teenmaardesk@gmail.com

RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...

తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 04 | సంచిక : 129 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | గురువారం | 30 అక్టోబర్ 2025 | పేజీలు : 08 | వెల ₹5

Published rom Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar, Nizamabad, Adilabad.


## మరో అరుదైన ఫీట్ సాధించిన రోహిత్‌శర్మ

వన్డే ర్యాంకింగ్స్ లో 781 పాయింట్స్‌తో అగ్రస్థానం

కొత్త చరిత్ర సృష్టించిన టీమిండియా మాజీ కెప్టెన్




07



# తెలంగాణపై 'మొంథా' తుపాను తీవ్ర ప్రభావం

- 16 జిల్లాలకు వరద ముప్పు హెచ్చరిక
- భద్రాచలంకు 50 కి.మీ, ఖమ్మంకు 110 కి.మీ దూరంలో కేంద్రీకృతం
- అత్యంత భారీ వర్ష ప్రభావిత జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణశాఖ హెచ్చరిక






మొంథా తుపాను తెలంగాణ జిల్లాలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తుండటంతో లోతట్టు ప్రాంతాలు నీటమునిగాయి. 16 జిల్లాలకు ఆకస్మిక వరదల ముప్పు ఉన్నట్లు వాతావరణశాఖ హెచ్చరించింది. మొంథా తుపాను ముప్పు ఆంధ్రా నుంచి తెలంగాణ వైపుకు మళ్లినట్లు వాతావరణశాఖ తెలిపింది.

02

## స్పామ్, సైబర్ నేరాల కట్టడికి కొత్త విధానం

కాలింగ్ నేమ్ ప్రజంటేషన్ విధానానికి ట్రాయ్ ఆమోదం

కాలర్ పారదర్శకత మెరుగు, స్పామ్ తగ్గించడమే లక్ష్యం




న్యూ ఢిల్లీ, అక్టోబర్ 29 (తీన్మార్ న్యూస్): కాలర్ పారదర్శకత మెరుగుపరచడంతో పాటు స్పామ్ తగ్గించాలనే లక్ష్యంలో భాగంగా టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా గుడ్ న్యూస్ చెప్పింది. మన కాంటాక్ట్ లిస్ట్ లో లేని కొత్త నంబర్ నుంచి వచ్చే ఇన్ కమింగ్ కాల్స్ కు వ్యక్తి పేరు కనిపించే విధానం మార్చికల్లా అందుబాటులోకి రానున్నట్లు సంబంధిత

మిగతా 2 లో

## ఒక్కో ఓటరుకు రూ. 60 వేలు బకాయి

- బూటకపు హామీలతో ప్రజలను మోసం చేశారు
- జూబ్లీహిల్స్‌లో డబ్బుతో ఓట్లు కొనుగోలుకు యత్నమని ఆరోపణ
- కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ ఫైర్



02

## రైతులు పంటలను వర్షాల భారీ నుంచి కాపాడుకోవాలి

తొందరపడి పంటలను అమ్ముకోవద్దు

వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



హైదరాబాద్, అక్టోబర్ 29 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో రైతులు తమ పంటలను వర్షాల భారీ నుంచి కాపాడుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. ఎవరైనా తొందరపడి

మిగతా 2 లో



## తెలంగాణ కేబినెట్‌లోకి మాజీ భారత క్రికెటర్

- మంత్రి పదవికి ప్రమాణస్వీకారం చేయనున్న అజారుద్దీన్
- గవర్నర్ కోటా ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదన

హైదరాబాద్, అక్టోబర్ 29 (తీన్మార్ న్యూస్): తెలంగాణ కేబినెట్‌లోకి మాజీ భారత క్రికెటర్, కాంగ్రెస్ నేత మహమ్మద్ అజారుద్దీన్ రానున్నారు. రేపు ఆయన మంత్రి పదవికి ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఇటీవల

మిగతా 2 లో

## నగర పౌరులకు కోసం సీపీ సజ్జనార్ వాట్సాప్ ఛానెల్

అధికారికంగా ప్రారంభించిన వీసీ సజ్జనార్

అప్‌డేట్లు అందించే లక్ష్యంతో ఏర్పాటు




హైదరాబాద్, అక్టోబర్ 29 (తీన్మార్ న్యూస్): నగర పౌరులకు అప్‌డేట్లు అందించేందుకు పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ అధికారిక వాట్సాప్ ఛానెల్‌ను బుధవారం ప్రారంభించారు. భారత్‌లో అత్యంత సురక్షితమైన, వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరమైన హైదరాబాద్ నుంచి ముఖ్యమైన

మిగతా 4 లో




## తుఫాన్ ప్రభావంతో పెద్ద సంఖ్యలో రైళ్ల రద్దు

కొన్ని రైళ్ల దారి మళ్లింపు

రైల్వే స్టేషన్లలో హెల్ప్ డెస్క్‌ల ఏర్పాటు

తెలంగాణ బ్యూరో, అక్టోబర్ 29 (తీన్మార్ న్యూస్): తీరం దాటిన మొంథా తుఫాన్ ఎఫెక్ట్‌తో తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. తీర ప్రాంతాల జిల్లాలో విధ్వంసం సృష్టించిన మొంథా. మిగతా జిల్లాల్లోనూ తీవ్ర పంట నష్టాన్ని మిగిల్చింది. ఇక, తుఫాన్ ప్రభావంతో


మిగతా 2 లో

## మరోసారి సైబర్ పోలీసుల్ని ఆశ్రయించిన మెగాస్టార్



- సోషల్ మీడియాలో అభ్యంతరకరమైన పోస్టులు:చిరంజీవి
- ఒక ఎక్స్ హ్యాండిల్ డీటెయిల్స్ తో కంప్లైంట్

02



## క్లౌడ్ సీడింగ్‌ను నిలిపివేసిన ఢిల్లీ ప్రభుత్వం

కాలుష్యాన్ని తగ్గించే ప్రక్రియకు అంతరాయం

రూ.3.21 కోట్లు ఖర్చు చేయగా డబ్బు వృథా

.. వివరాలు 2లో



## భారీ వర్షాల నేపథ్యంలో రంగంలోకి హైడ్రా కమిషనర్


రహదారులపై నీరు నిలవకుండా చూడాలి

అధికారులకు ఆదేశాలు జారీ

.. వివరాలు 2లో

# తెలంగాణపై 'మొంథా' తుపాను తీవ్ర ప్రభావం

తెలంగాణ బ్యూరో, అక్టోబర్ 29 (తీన్మార్ న్యూస్): మొంథా తుపాను తెలంగాణ జిల్లాలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తుండటంతో లోతట్టు ప్రాంతాలు నీటమునిగాయి. 16 జిల్లాలకు ఆకస్మిక వరదల ముప్పు ఉన్నట్లు వాతావరణశాఖ హెచ్చరించింది. మొంథా తుపాను ముప్పు ఆంధ్రా నుంచి తెలంగాణ వైపుకు మళ్లినట్లు వాతావరణశాఖ తెలిపింది. ప్రస్తుతం ఉత్తర వాయవ్య దిశగా కదులుతున్న తుపాను భద్రాచలంకు 50 కిలోమీటర్లు, ఖమ్మంకు 110 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉన్నట్లు వెల్లడించింది. తుపాను ప్రభావంతో మూడు జిల్లాల్లో అతిభారీ వర్షాలు కురవనున్నట్లు పేర్కొంది. ఈ నేపథ్యంలో ఆయా జిల్లాల నివాసితులు అప్రమత్తంగా ఉండాలని వాతావరణశాఖ హెచ్చరించింది.




మూడు జిల్లాల్లో అత్యంత భారీవర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. వరంగల్, హన్మకొండ, మహబూబాబాద్ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, నిర్మల్, జగిత్యాల, కరంనగర్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, మంచిర్యాల, సిద్ధిపేట, యాదాద్రి, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, సూర్యాపేట జిల్లాల్లో అతిభారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని పేర్కొంది. ఈ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారి చేసింది.

కుమురం భీం ఆసిఫాబాద్, నిజామాబాద్, కామారెడ్డి, మెదక్, రంగారెడ్డి, నల్గొండ, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని చెప్పింది. ఈ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది.


## తుఫాన్ ప్రభావంతో పెద్ద సంఖ్యలో రైళ్ల రద్దు

మొదటి పేజీ తరువాయి

ఈస్ట్ కోస్ట్, సౌత్ సెంట్రల్ రైల్వే పరిధిలో పెద్ద సంఖ్యలో రైళ్లను పూర్తిగా రద్దు చేయాల్సిన పరిస్థితి. కొన్ని రైళ్లను దారి మళ్లించగా కోస్తా ప్రాంతాలు విజయవాడ మీదుగా నడవాల్సిన చాలా రైళ్లను రద్దు చేశారు. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని ప్రధాన రైల్వే స్టేషన్లలో హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేసింది రైల్వే శాఖ.

1. విజయవాడ గూడూరు – 08624-250795
2. నెల్లూరు – 9063347961
3. ఒంగోలు – 7815909489
4. బాపట్ల – 7815909329/7780499895
5. తెనాలి – 7815909463
6. విజయవాడ – 0866-2575167
7. ఏలూరు – 7569305268
8. రాజమండ్రి – 8331987657
9. సామర్లకోట – 7382383188
10. తుని – 7815909479
11. అనకాపల్లి – 7569305669
12. భీమవరం – 7815909402
13. గుడివాడ – 7815909462
14. కాకినాడ – 0884-2374227
15. గుంటూరు – 6302201468
16. గుంతకల్లు తిరుపతి – 9063311778
17. రేణిగుంట – 7815915626
18. కడప– 8340584700
19. సికింద్రాబాద్– 040-27786170 / 040-27786140
20. కాజీపేట – 0870-2576430
21. వరంగల్ – 9063328082
22. చర్లపల్లి – 040-27781765
23. హైదరాబాద్ – 9063330400
24. లింగంపల్లి – 9390501704
25. ఖమ్మం – 9063325169

## క్లౌడ్ సీడింగ్‌ను నిలిపివేసిన ఢిల్లీ ప్రభుత్వం



న్యూ ఢిల్లీ, అక్టోబర్ 29 (తీన్మార్ న్యూస్): ఢిల్లీలో కాలుష్య నియంత్రణ కోసం కృత్రిమ వర్షాలు కురిసేలా ప్రభుత్వం క్లౌడ్ సీడింగ్ ప్రక్రియ మొదలుపెట్టిన సంగతి తెలిసిందే. కాలుష్యాన్ని తగ్గించేందుకు మేఘాలను కృత్రిమంగా చల్లబరిస్తే వర్షాలు కురుస్తాయని ప్రభుత్వం భావించింది. అయితే ఆశించిన ఫలితం లేకపోవడంతో క్లౌడ్ సీడింగ్‌ను నిలిపివేసింది. ఈ నెల 28న ఢిల్లీ ప్రభుత్వం ఐఐటీ కాన్పూర్ సహకారంతో మేఘాలపై వాటిని చల్లబరిచే రసాయనాలను విమానాల ద్వారా చల్లించింది. కానీ మేఘాల్లో తగినంత తేమ లేకపోవడంతో వర్షం కురవలేదని తెలుస్తోంది. అంతే కాకుండా ఈ ప్రక్రియ కోసం రూ.3.21 కోట్లు ఖర్చు చేయగా డబ్బు వృధా అయింది. దీనిపై ఐఐటీ కాన్పూర్ డైరెక్టర్ మనీంద్ర అగర్వాల్ మాట్లాడుతూ క్లౌడ్ సీడింగ్ వల్ల వర్షాలు కురవలేదు కానీ భవిష్యత్ ప్రయత్నాల కోసం ముఖ్యమైన సమాచారం లభించిందన్నారు. ఇదిలా ఉంటే క్లౌడ్ సీడింగ్‌తో కృత్రిమ వర్షాలు కురుస్తాయని కాలుష్యం నుండి కాస్త ఉపశమనం లభిస్తుందని ప్రజలు భావించారు. కానీ కానీ ఊహించినట్టు జరగకపోవడంతో నిరాశ చెందుతున్నారు.

## ఒక్కో ఓటరుకు రూ. 60 వేలు బకాయి

హైదరాబాద్, అక్టోబర్ 29 (తీన్మార్ న్యూస్): రెండేళ్ల కిందట బూటకపు హామీలతో కాంగ్రెస్ ప్రజలు నమ్మించి మోసం చేసిందని ఇప్పుడు కూడా జూబ్లీహిల్స్‌లో ప్రజలకు డబ్బులు ఇచ్చి ఓట్లు కొనుగోలు చేసేందుకు ప్రయత్నిస్తున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఒక్కో ఓటరుకు ఈ ప్రభుత్వం రూ.60వేలు బకాయి పడ్డారని తెలిపారు. వారిచ్చే ఓటుకు రూ.2వేలు తీసుకొని మిగితా రూ.58వేలు ఎప్పుడిస్తారని ప్రజలు ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. ఆ పైసలు తీసుకొని ఓటు మాత్రం బీఆర్ఎస్‌కు వేయాలని అన్నారు. బుధవారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళనంలో కేటీఆర్ పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం, మంత్రుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఏ ఒక్కరూ సంతోషంగా లేరని పాలన పడకేసిందని అన్నారు. రైతులు పండించిన ధాన్యం, పత్తి కొనుగోలు చేసే పరిస్థితే లేదని చెప్పారు. అన్నదాతలకు బోనస్, పెట్టుబడి సాయం, విత్తనాలు, ఎరువులు కూడా అందట్లేదని అన్నారు. ఎరువుల కోసం లైన్‌లో నిలబడి రైతు చనిపోయిన దుస్థితి రాష్ట్రంలో నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. రూ.73వేల కోట్లు రైతుబంధు రూపంలో రైతుల అకౌంట్లు వేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదైతే ఆ రైతుల గోస పట్టించుకోని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగులను సైతం మోసం చేశారని మండిపడ్డారు. మొత్తం మీద ఇప్పటి వరకు ఇచ్చినవి ఆరు, ఏడు వేల ఉద్యోగాలు కూడా లేవని ఎద్దేవా చేశారు. దీనిపై మంత్రులు అబద్ధాలు చెబుతున్నారని కానీ, వారు కూడా ఒకరికి ఒకరు పొంతన లేని నెంబర్లు చెబుతున్నారంటూ సెటైర్లు వేశారు. పదే పదే ఇందిరమ్మ రాజ్యం అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ఆ ఇందిరమ్మ రాజ్యంలో ఒక్క ఇల్లు కూడా కట్టకపోగా.. వేలాది ఇళ్లను నేలమట్టం చేసిందని మండిపడ్డారు. పెద్దల ఇండ్ల జోలికి వెళ్లిన హైడ్రా పేదల ఇల్లు కనిపిస్తే కూల్చివేస్తున్నదంటూ మండిపడ్డారు. మంత్రులు జూబ్లీహిల్స్‌లో గల్లీ లీడర్లలా తిరుగుతూ పాలనను పక్కన పెట్టేశారని ఫైరయ్యారు. మరోవైపు మున్నూరు కాపులకు కేసీఆర్ ఎంతో చేశారని గుర్తు చేశారు. 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామంటూ బీసీలను కాంగ్రెస్ సర్కార్ మోసం చేస్తున్నదని ఫైరయ్యారు. బీసీలకు ఏడాదికి రూ.20వేల కోట్ల చొప్పున ఐదేళ్లలో లక్ష కోట్ల బడ్జెట్ ఇస్తామని చెప్పి ఇప్పుడెందుకు ఇవ్వట్లేదో చెప్పాలని



నిలదీశారు. బీసీలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో బీఆర్ఎస్‌ను గెలిపించి కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. మరోవైపు దొంగ ఓట్లతో అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే కాంగ్రెస్ 12, 13వేల దొంగ ఓట్లు సృష్టించినట్లు తెలుస్తున్నదని ప్రజలు స్వయంగా బూత్‌లకు వెళ్లి ఓటు వేసి వాళ్లకు బుద్ధి చెప్పాలని అన్నారు. ఇది కారుకు, బుల్డోజర్‌కు మధ్య జరుగుతున్న ఎన్నికలని అన్నారు. బుల్డోజర్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని జూబ్లీహిల్స్ ప్రజలకు పిలుపునిచ్చారు.

### జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కేటీఆర్ రోడ్ షోలు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఈ నెల 31 నుంచి వచ్చేనెల 9 వరకు విస్తృత స్థాయిలో ప్రచారం చేయనున్నారు. ఈ మేరకు పర్యటన షెడ్యూల్‌ను ప్రకటించారు. అక్టోబర్ 31న షేక్‌పేట్, నవంబర్ 1న రెహమత్‌నగర్, 2న యూసుఫ్‌గూడ, 3న బోరబండ, 4న సోమాజిగూడ, 5న వెంగళరావు నగర్, 6న ఎర్రగడ్డ డివిజన్లలో వరుసగా రోడ్ షోలు నిర్వహించనున్నారు. 8న షేక్‌పేట్, యూసుఫ్‌గూడ, రెహమత్ నగర్ డివిజన్లలో రోడ్ షో కార్యక్రమం ఉంటుంది. 9న షేక్‌పేట్ నుంచి బోరబండ వరకు నిర్వహించే బైక్ ర్యాలీతో ప్రచారం ముగుస్తుంది.

## ఉద్యోగుల సంక్షేమం కోసం మోడీ సర్కార్ కీలకమైన నిర్ణయం

### 8వ వేతన సవరణ విధివిధానాలకు కేబినెట్ ఆమోదం

### హర్షనీయమని పేర్కొన్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

తెలంగాణ బ్యూరో, అక్టోబర్ 29 (తీన్మార్ న్యూస్): కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం కోసం మోడీ సర్కార్ మరో కీలకమైన నిర్ణయం తీసుకుందని, ఉద్యోగుల వేతనాలకు సంబంధించి 8వ వేతన సవరణ సంఘం విధివిధానాలు కేంద్ర కేబినెట్ ఆమోదించడం హర్షనీయమని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఉద్యోగులు చేస్తున్న కృషికి సరైన గుర్తింపును కల్పిస్తూ వారి జీవన ప్రమాణాలను మరింతగా మెరుగుపరిచే దిశగా కేంద్రంనిర్ణయం తీసుకుందన్నారు. బుధవారం ఒక ప్రకటనలో పేర్కొంటూ ప్రభుత్వ ఉద్యోగులకు, దేశ ఆర్థిక వ్యవస్థకు పెద్ద ఊరటనిస్తుందని, వేతన సవరణ ద్వారా వారిలో మరింత ఉత్సాహం పెరగడంతోపాటుగా సంస్థల పనితీరులో ఉత్పాదకత పెరిగి ప్రజా సేవల్లో మరింత నాణ్యత మెరుగవుతుందన్నారు.

ఈ నిర్ణయంతో ఉద్యోగుల ఆర్థిక వెసులుబాటుతో పాటు దేశీయ వినియోగం పెరిగి, ఆర్థిక వృద్ధికి బలం చేకూర్చుతుంది. మరో వైపు ఉద్యోగుల సంక్షేమం, దేశ ఆర్థికాభివృద్ధికి రెట్టింపు ఉత్సాహాన్ని అందిస్తుంది. నిరంతరం ప్రజలు, ఉద్యోగుల సంక్షేమం గురించి ఆలోచించే ప్రధాని మోడీ మంత్రివర్గం ఈ నిర్ణయం



తీసుకోవడం పట్ల ధన్యవాదాలు తెలిపారు. ఈప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 2016లో జరిగిన 7వ పీఆర్సీలో కీలకమైన సంస్కరణలు తీసుకొచ్చారు. 2006లో జరిగిన 6వ పే రివిజన్ కమిషన్ తో పోలిస్తే ఉద్యోగులకు అనుకూలమైన మార్పులను తీసుకొచ్చిందన్నారు.

2006 పీఆర్సీలో కనీస వేతన రూ.7వేలుగా ఉండగా 2016 నాటి 7వ పీఆర్సీ రెండున్నర రెట్లు పెంచి కనీస వేతనం రూ.18వేలకు పెంచారు. వేతనంలో కనీసం 3 శాతం ఇంక్రిమెంట్ ఉండాలనే నిర్ణయం కూడా ఈ ప్రభుత్వం ఏర్పడిన తరువాతే తీసుకుందన్నారు. 8వ పీఆర్సీ ద్వారా మరిన్ని మార్పులను కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చింది. ఈ నిర్ణయంతో 50 లక్షలకు పైగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు, 65 లక్షలకు పైగా పెన్షనర్లకు లబ్ధి చేకూరుతుందని వెల్లడించారు.

## స్పామ్, సైబర్ నేరాల కట్టడికి కొత్త విధానం

మొదటి పేజీ తరువాయి




వర్గాలు తెలిపారు. ఈ మేరకు ఈ విధానం ప్రస్తుతం ఒక్కో సర్కిల్‌లో ప్రయోగాత్మకంగా పరీక్షిస్తున్నారు. పెరిగిపోతున్న సైబర్ నేరాలు, డిజిటల్ అరెస్టుల నేపథ్యంలో వీటిని అరికట్టేందుకు కాలింగ్ నేమ్ ప్రజంటేషన్ విధానాన్ని టెలికాం విభాగం ప్రతిపాదించింది. ఈ ప్రతిపాదనకు ట్రాయ్ అంగీకరించిది. ఈ విధానం అమల్లోకి వస్తే అవతలి వైపు నుంచి వచ్చే గుర్తుతెలియని కాల్స్ విషయంలో మొబైల్ వినియోగదారులు మరింత అప్రమత్తంగా ఉండే అవకాశం కలగనుంది.

## రైతులు పంటలను వర్షాల భారీ నుంచి కాపాడుకోవాలి

మొదటి పేజీ తరువాయి



పంటలను అమ్ముకోవద్దని, అదే విధంగా వరి కోతలు వాయిదా వేసుకోవాలని కోరారు. బుధవారం భారీ వర్షాలు, మెంథా తుఫాను తీరం దాటి, తుఫాను దిశ మార్చుకున్న నేపథ్యంలో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్లతో ఫోన్లో మాట్లాడి పలు సూచనలు, కీలక ఆదేశాలు జారీ చేశారు. లోతట్టు గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలని, ప్రజలను వాగులు వంకలు దాటకుండా చూడాలని, అందుకోసం పోలీసు సిబ్బంది సేవలను వినియోగించుకోవాలని పేర్కొన్నారు. ఈ వర్ష ప్రభావంతో వరద ఉధృతి పెరిగే అవకాశం ఉన్న దృష్ట్యా చెరువుల వద్ద నీటిపారుదల శాఖ అధికారులు, సిబ్బంది పర్యవేక్షణ గా ఉండాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితిలో తప్ప ఇంటి నుంచి బయటికి రావద్దని ప్రజలను కోరారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తుండటంతో అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు.

## మరోసారి సైబర్ పోలీసుల్ని ఆశ్రయించిన మెగాస్టార్

హైదరాబాద్, అక్టోబర్ 29 (తీన్మార్ న్యూస్): టాలీవుడ్ స్టార్ హీరో మెగాస్టార్ చిరంజీవి మరోసారి సైబర్ క్రైమ్ పోలీసుల్ని ఆశ్రయించారు. ఇటీవలే డీప్ ఫేక్, తన అనుమతి లేకుండా పేరు, వాయిస్, ఫొటోలను వాణిజ్య ప్రకటనలకు వాడుకోవడంపై చిరంజీవి ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. తాజాగా తనపై సోషల్ మీడియాలో అభ్యంతరకరమైన పోస్టులు పెడుతున్నారని పేర్కొంటూ ఒక ఎక్స్ హ్యాండిల్ డీటెయిల్స్ తో కంప్లైంట్ చేశారు. హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు ఇటీవలే తీర్పు ఇచ్చినా ఇంకా ఇలాంటి పోస్టులు పెడుతున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. చిరంజీవి ఇచ్చిన ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు కేసు నమోదు చేశారు. టీఆర్పీ, లాభాల కోసం చిరంజీవి అనుమతి లేకుండా ఆయన పేరు, వాయిస్, ఫొటోలను వాడి దుర్వినియోగం చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశిస్తూ హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు ఇటీవలే ఆదేశాలు జారీ చేసింది.

## తెలంగాణ కేబినెట్‌లోకి మాజీ భారత క్రికెటర్

మొదటి పేజీ తరువాయి

గవర్నర్ కోటా ద్వారా ఎమ్మెల్సీగా అజారుద్దీన్ పేరును రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. ఆ ప్రతిపాదనకు ఆమోదం లభించడంతో మంత్రి పదవి ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించారు. మంగళవారం సాయంత్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన అజారుద్దీన్, తనకు ఇచ్చిన అవకాశంపై కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ పట్ల నిబద్ధతతో పనిచేస్తానని, రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. అజారుద్దీన్ మంత్రి పదవిలోకి రావడం ద్వారా ఓల్డ్ సిటీలో కాంగ్రెస్ స్థాయిలో కొత్త ఉత్సాహం నెలకొనే అవకాశముంది. ఓల్డ్ సిటీ ముస్లిం ఓటర్లను ఆకర్షించేందుకు, మైనార్టీ వర్గాల మద్దతును బలోపేతం చేసేందుకు ఈ నిర్ణయం కీలకంగా మారనుంది. ప్రముఖ క్రికెటర్‌గా భారత జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించిన అజారుద్దీన్ 2019లో తెలంగాణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా కూడా బాధ్యతలు నిర్వహించారు. ఇప్పుడు రాష్ట్ర కేబినెట్‌లో కీలక బాధ్యతలు స్వీకరించనున్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో రంగంలోకి హైడ్రా కమిషనర్



హైదరాబాద్, అక్టోబర్ 29 (తీన్మార్ న్యూస్): మెంథా తుఫాన్ కారణంగా తెలంగాణలోనూ భారీ వర్షాలు కురుస్తున్నాయి. రాష్ట్రంలోని పలు జిల్లాలతో పాటూ హైదరాబాద్‌లోనూ బుధవారం ఉదయం నుండి ఎడతెరిపిలేని వర్షం కురుస్తోంది. దీంతో పలు ప్రాంతాలు జలమయం అయ్యాయి. వర్షం కారణంగా ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. కొన్నిచోట్ల ట్రాఫిక్ జామ్ సమస్యలు ఏర్పడుతున్నాయి. ఈ నేపథ్యంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్, జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ నేరుగా రంగంలోకి దిగారు. లక్డీకపూల్ పరిసర ప్రాంతాలను ఆయన పరిశీలించారు. రహదారులపై నీరు నిలవకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. లక్డీకపూల్ పైపు లైన్ పనులను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ట్రాఫిక్ సమస్యలు లేకుండా చూడాలని చెప్పారు.

